Telugu Fine Arts Society
తెలుగు కళా సమితి
A 501 (c) Non Profit org, Tax ID : 22-2534166

# 2019 సంక్రాంతి సందర్భంగా తెలుగు పోటీలు

## Senior Category – Telugu Poem Recitation

- **Practice and memorize any 1 poem from below**
- **Bonus points for reciting 1 additional poem.**
- **Judging will be based on following.**
    - **UchchAraNa (Pronunciation) (5 pts + 2 bonus pts)**
    - **Pada Vibhajana (Division of the text) (5 pts + 2 bonus pts)**
    - **Bhavam (Sense of understanding of the poem) (5 pts+ 2 bonus pts)**
    - **Fluency in recitation (5 pts + 2 bonus pts)**

### Poem Recital

**Poem 1 :**

ఉ. ఎవ్వనిచే జనించు జగమెవ్వని లోపలనుండు లీనమై
ఎవ్వని యందుడిందు పరమేశ్వరు డెవ్వడు మూలకారణం
బెవ్వడనాది మధ్యలయు డెవ్వడు సర్వము దాన యైన వా
డెవ్వడు వాని నాత్మభవున్ ఈశ్వరునే శరణంబు వేడెదన్.

**Poem 2:**

శా. లా వొక్కింతయు లేదు ధైర్యము విలోలం బయ్యె ప్రాణంబులున్
ఠావుల దప్పెను మూర్ఛ వచ్చె తనువున్ డస్సె శ్రమం బయ్యెడిన్
నీవే తప్ప నితః పరంబెరుగ  మన్నింపం దగున్ దీనునిన్
రావే యీశ్వరాకావవే ! వరద !సంరక్షింపు భద్రాత్మకా!

**Poem 3:**

చ. చదువది యెంత గల్గిన, రసజ్ఞత యించుక చాలకున్న యా
చదువు నిరర్థకంబు, గుణసంయుతు లెవ్వరు మెచ్చరెచ్చటం ,
పదునుగ మంచికూర నలపాకము చేసిన నైన, నందు నిం
పొదవెడు నుప్పు లేక, రుచి పుట్టగ నేర్చునటయ్య భాస్కరా!

**Poem 4 :**

ఉ .  అమ్మల గన్న యమ్మ ముగురమ్మలమూలపుటమ్మ చాల పె
ద్దమ్మ సురారులమ్మ కడుపారడి పుచ్చినయమ్మ తన్నులో
నమ్మినవేల్పుటమ్మలమనమ్ముల నుండెడియమ్మ దుర్గ మా
యమ్మ కృపాబ్ధి ఇచ్చుత మహత్వపటుత్వకవిత్వసంపదన్.

**Poem 5 :**

మ.  సిరికిం జెప్పఁడు; శంఖ చక్ర యుగముం జేదోయి సంధింపఁ; డే
పరివారంబునుఁ జీరఁ; డభ్రగపతిం బన్నింపఁ; డాకర్ణికాం
తర ధమ్మిల్లముఁ జక్క నొత్తఁడు; వివాదప్రోత్థితశ్రీకుచో
పరిచేలాంచలమైన వీడఁడు గజప్రాణావనోత్సాహియై.

# 2019 సంక్రాంతి సందర్భంగా తెలుగు పోటీలు

## Senior Category – Telugu Prose Reading

- **Pick, Practice and Read any 1 prose below.**
- **Judging will be based on following.**
    - **UchchAraNa (Pronunciation) (5 pts)**
    - **Pada Vibhajana (Division of the text) (5 pts)**
    - **Bhavam (Sense of understanding of what you are reading) (5 pts)**
    - **Fluency in reading (5 pts)**

### గంట మ్రోగించేది ఎవరు?

ఒకానొక గ్రామంలో ఒక దొంగ గుడిలో గంట దొంగలించి అడవిలోకి పారిపోయాడు. ఊళ్ళో వాళ్ళు వెంట పడ్డారు. పరిగెడుతుంటే గంట చప్పుడు అవుతుంది కదా? పట్టుబడి పోతాడేమో అన్న భయంతో గంట అడవిలో దాచేసి, తనూ దాక్కున్నాడు. దొంగ దొరకకపోతే ఊళ్ళో వాళ్ళు తిరిగి వెళ్లి పోయారు.

మళ్ళీ గంటతో పాట్లు ఎవరు పడతారు అనుకుని దొంగ కూడా గంటని అడవిలో వదిలేసాడు.

కాల క్రమేణ ఈ సంఘటన అందరూ మర్చిపోయారు.

ఒక రోజు సాయంత్రం పూట హటాత్తుగా గంట మ్రోగడం మొదలెట్టింది. అడవిలోంచి గంట చప్పుడు గ్రామంలో వినిపించింది. గ్రామస్తులు అంతా భయ పడ్డారు. గంట కొడుతున్నది ఎవరు? అని ఒకరితో ఒకరు చర్చించుకున్నారు.

చివరికి సమాధానము తోచక అడవిలో ప్రేతాలు ఉన్నాయని, అవే గంట కొడుతున్నాయని ఒక ఆధారం లేని పుకారు మొదలయ్యింది. గ్రామంలో వాళ్ళు భయ పడి అడవి వైపు వెళ్ళడం మానేశారు. కాని ఇది ఇబ్బందికరమైన విషయం. ఎందుకంటే పాత కాలంలో ఇప్పుడు దొరికినంత సులువుగా అన్నీ దొరికేవు కాదు. పొయ్యిలోకి కట్టెలు కావాలన్న, వేట ఆడాలన్నా, చాపలు పట్టాలన్నా, వేరే గ్రామాలకు వెళ్ళాలన్నా అడవిలోంచి వెళ్లక తప్పదు. ఇలా గంట కొడుతున్న ప్రేతాలకు భయపడి అడవిలోకి వెళ్లక పోతే గ్రామస్తులకి ఇవన్ని ఉండవు. అది ఇబ్బందే కదా!

మాటి మాటికీ గంట వినిపించడం ఒక సాధారణ విషయం అయిపోయింది. గంట మ్రోగినప్పుడల్లా ఊళ్ళో వాళ్లకి చెప్పుకో లేనంత భయం. తట్టుకో లేక కొంత మంది గ్రామం వదిలి వెళ్ళిపోయారు.

ఒక రోజు గంట చప్పుడు వినిపిస్తుంటే ఒక అవ్వ “అసలు గంట ఎవరు కొడుతున్నారు? ప్రేతాలున్నాయంటే నేను నమ్మను!” అనుకుంది. అడవిలోకి వెళ్లి చూద్దామనుకుంది.

మర్నాడు  అలాగే వెళ్లి చూసింది. గంట చప్పుడు ఎటు వైపు వస్తోందో పరిశీలించి అటువైపు వెతికింది. కొంత సేపటికి చూసిన దృశ్యానికి పడీ నవ్వడం మొదలెట్టింది.

గంట ఒక చెట్టు మీద వేల్లాడుతోంది. ఆ చెట్టు మీద బోల్డన్ని కోతులు వున్నాయి. గాలి తగిలినా, కోతి తగిలినా, గంట ఊగి కొట్టుకుంటోంది.

అవ్వ నవ్వుకుంటూ తిరిగి గ్రామంలోకి వెళ్ళింది. వెళ్లి ఊరి పెద్దను కలిసి, “నాకు ఈ గంట బాధ నుంచి విముక్తి ఎలా చెందాలో, ఒక ఉపాయం తట్టింది. దానికి నాకు కొంత సామగ్రి కావాలి. మీరు కొంత డబ్బు ఇప్పిస్తే, నేను ఈ సమస్యని పరిష్కరిస్తాను. ఇంక ఎవ్వరు మన గ్రామం వదిలి పోనవసరం లేదు” అని చెప్పింది.

ఊరి పెద్ద ఆ అవ్వకి యజ్ఞమో, నోమో, పూజో అలాతిదేదో తెలుసేమో అనుకుని కొంత డబ్బు ఇచ్చి పంపించాడు. ఆవిడ ప్రయత్నం ఫలించాలని, ఊరికి మంచి జరగాలని దేవుడికి మొక్కుకున్నాడు.

మర్నాడు  అవ్వ తన పెద్ద కొడుకుని వెంట పెట్టుకుని, బజారులోకి వెళ్లి అరిటి పళ్ళు, మామిడి పళ్ళు, వేరుసెనగ పల్లీలు కొనుక్కుంది. విషయం చూసిన వాళ్ళంతా అవ్వ యే పూజ చేస్తుందో అనుకున్నారు.

అవ్వ, తన కొడుకు, ఇద్దరు సామాను తీసుకుని అడవిలోకి వెళ్ళారు. ఊళ్ళో వాళ్ళు ఊపిరి బిగించుకుని అడివి అంచున ఎదురు చూసారు.

అడవిలో అవ్వ కోతులకు పళ్ళు, పల్లీలు చూపించింది. అవి చూసిన కోతులు చెట్టు దిగి పళ్ళు తినడం మొదలెట్టాయి. చటుక్కున కుర్రాడు చెట్టు ఎక్కి గంట తీసుకుని దిగి పోయాడు.
అవ్వ, కుర్రాడు గంటతో సహా తిరిగి ఊళ్లోకి వచ్చారు.

యేమవుతుందో అని ఆత్రంగా ఎదురు చూస్తున్న గ్రామస్తులు నవ్వుకుంటూ తిరిగి వచ్చిన వాళ్ళిద్దరిని చూసి ఆశ్చర్య పోయారు.  అవ్వ జరిగినదంతా చెప్పింది. ఊళ్లోవాళ్ళు ఆమె ధైర్య సాహసాలని, తెలివి తేటలని మెచ్చుకున్నారు. “అనవసరంగా ఇంత కాలం మూఢ నమ్మకాలతో, అపోహలతో అనవసరంగా ఇబ్బంది పడ్డామే!” అని అనుకున్నారు.   అప్పటి నుంచి గ్రామంలో అందరు ప్రశాంతంగా వున్నారు.

## విష్ణు మహిమ

ఒక రోజు అక్బర్ బీర్బల్ ని సరదాగా ఆట పట్టించాలని అనుకున్నారు.

"బీర్బల్, నాకొక సందేహముంది, తీరుస్తావా? అలనాడు విష్ణుమూర్తి ఒక ఏనుగు ఆర్తనాదాలు విని వెంటనే దాన్ని రక్షించడానికి పరిగెట్టాడని నేను వేద పురాణాలలో వుందని విన్నాను. యెందుకలా? అక్కడ సేవకులెవరూ లేరా?" అని అక్బర్ బీర్బల్ ని అడిగారు.

బీర్బల్ ఇలా జవాబు చెప్పాడు, "సమ్రాట్, మీ సందేహం నేను సమయమొచ్చినప్పుడు తీరుస్తాను!"

కొన్ని రోజులు గడిచాయి. బీర్బల్ ఒక పనిమనిషిని పిలిచి ఆమె చేతికొక మైనపు బొమ్మను ఇచ్చాడు. బొమ్మ అచ్చు ఒక శిశువు రూపంలో ఉంది. "ఈ రోజు నేను మహారాజుతో తోటలో ఉన్నప్పుడు, ఈ బొమ్మని తీసుకుని నీట్లో పడిపోయినట్టు నటించు, నీకు మంచి బహుమానమిప్పిస్తాను," అని ఆ పనిమనిషికి చెప్పాడు.

అలాగే పనిమనిషి సాయంత్రం అక్బర్, బీర్బల్ తోటలో విహరిస్తుంటే తోట నడిమధ్య ఉన్న మడుగులో కాలు జారి పడిపోయినట్టు నటించింది. తనతో పాటు ఆ శిశువు బొమ్మకూడ నీళ్ళల్లో పడిపోయింది.

అక్బర్ ఈ దృశ్యం  చూడగానే వెంటనే నిండు బట్టలతోనే నీళ్ళల్లోకి దూకి ఆ శిశువు బొమ్మని కాపాడ సాగాడు.

బీర్బల్ మడుగు గట్టున నిలుచుని, "మహారాజా, యెందుకు మీరు నీళ్ళల్లో దూకరు? సేవకులని పురమాయిస్తే సరిపోయేది కదా?" అన్నాడు.

"ఒక శిశువు ప్రాణాపాయ స్థితిలో కనిపిస్తే మీరు యెలా ముందూ వెనకా చూడకుండా ఆదుకోవాలనుకున్నారో, విష్ణుమూర్తి కూడా అలాగే తన భక్తుడైన ఆ ఏనుగుని కాపాడడానికి వెనకాడలేదు" అని చాలా తెలివిగా అక్బర్ సందేహం తీర్చాడు.

# 2019 సంక్రాంతి సందర్భంగా తెలుగు పోటీలు

## Senior Category – Telugu Speaking

- **Pick, Practice and speak on any 1 topic from below.**
- **Judging will be based on following.**
  - **UchchAraNa (Pronunciation) (5 pts)**
  - **Pada Vibhajana (Division of the text) (5 pts)**
  - **Bhavam (Sense of understanding of what you are speaking) (5 pts)**
  - **Fluency in articulation (5 pts)**

**Prepare and Present a short speech on any of the following topics in తెలుగు:**

1) సంక్రాంతి పండగ ఎన్ని రోజులు? ఈ పండగ జరుపుటకు వెనక శాస్త్రీయ (సైంటిఫిక్) కారణములు ఏమిటి?
2) మన తెలుగు పండగలు ఏమిటి? మీరు ఇక్కడ ఎలా జరుపుకుంటున్నారు? (ఏవైనా రెండు పండగలు)

Telugu Fine Arts Society
తెలుగు కళా సమితి
A 501 (c) Non Profit org, Tax ID : 22-2534166

# 2019 సంక్రాంతి సందర్భంగా తెలుగు పోటీలు

## Junior Category – Telugu Poem Recitation

- **Practice and memorize any 1 poem from below**
- **Bonus points for reciting 1 additional poem.**
- **Judging will be based on following.**
  - **UchchAraNa (Pronunciation) (5 pts + 2 bonus pts)**
  - **Pada Vibhajana (Division of the text) (5 pts + 2 bonus pts)**
  - **Bhavam (Sense of understanding of the poem) (5 pts + 2 bonus pts)**
  - **Fluency in recitation (5 pts + 2 bonus pts)**

### Poem Recital

| **Poem 1** | **Poem 2** |
|---|---|
| తలనుండు విషము ఫణికిని<br>వెలయంగా దోకనుండు వృశ్చికమునకున్<br>దలతోఁక యనక యుండును<br>ఖలునకు నిలువెల్ల విషము గదరా సుమతీ! | అనువు గాని చోట అధికుల మన రాదు<br>కొంచెముండు టెల్ల కొదువగాదు<br>కొండ అద్దమందు కొంచమై యుండదా<br>విశ్వదాభిరామ వినుర వేమ |
| **Poem 3** | **Poem 4** |
| ఏరకుమీ కసుకాయలు<br>దూరకుమీ బంధుజనుల దోషము సుమ్మీ<br>పారకుమీ రణమందున<br>మీరకుమీ గురువు లాజ్ఞ మేదిని సుమతీ! | సిరి దా వచ్చిన వచ్చును<br>సలలితముగ నారికేళ సలిలము భంగిన్<br>సిరి దాఁ బోయిన బోవును<br>కరిమింగిన వెలగపండు కరణిని సుమతీ! |
| **Poem 5** | |
| కలఁ డందురు దీనుల యెడఁ,<br>గలఁ డందురు పరమయోగి గణముల పాలం,<br>గలఁ డందు రన్నిదిశలను,<br>గలఁడు కలం డనెడి వాఁడు గలఁడో లేఁడో? | |

Telugu Fine Arts Society
తెలుగు కళా సమితి
A 501 (c) Non Profit org, Tax ID : 22-2534166

# 2019 సంక్రాంతి సందర్భంగా తెలుగు పోటీలు

## Junior Category – Telugu Prose Reading

- **Pick, Practice and Read any 1 prose from below.**
- **Judging will be based on following.**
  - **UchchAraNa (Pronunciation) (5 pts)**
  - **Pada Vibhajana (Division of the text) (5 pts)**
  - **Bhavam (Sense of understanding of what you are reading) (5 pts)**
  - **Fluency in reading (5 pts)**

### పిచుక గుణం

ఒకానొకప్పుడు ఒక ఊరిలో ఒక అమాయకపు పిచుక వుండేది. మనసులో ఏ కల్మషంలేని ఆ పిచుకకో ఒక రోజు ఒక కాకుల గుంపు పరిచయం అయ్యింది. ఆ కాకులతో పిచుకకి స్నేహం అయ్యింది.

పిచుకకి అందరూ చెప్పారు – ఆ కాకులతో స్నేహం చేయద్దు, అవి మంచివి కావు, అని. కాని ఆ పిచుక మాట వినలేదు.

ఒక రోజు కాకుల గుంపు ఎటో వెళ్తూ పిచుకను కూడా తోడు రమ్మన్నాయి. అమాయక పిచుక ఎక్కడకి, ఎందుకు అని అడగకుండా, ఆ కాకులను గుడ్డిగా నమ్మి వాటితో వెళ్ళింది.

కాకులు ఒక పొలానికి వెళ్లి అక్కడ మొక్కలన్నిటిని ధ్వంసం చేయ సాగాయి. పిచుక నిస్సహాయంగా ఏమి చేయాలో తెలీకా అటూ ఇటూ గెంతుతూ వుంది. ఇంతలో ఆ పొలం రైతులు పరిగెత్తుకుంటూ వచ్చి ఒక పెద్ద కర్రతో ఆ కాకులను కొట్టడం మొదలెట్టారు. కాకుల గుంపుకు ఇది అలవాటే, అవి తుర్రున ఎగిరిపోయాయి. పిచుక రైతులకు దొరికిపోయింది.

“బాబోయ్! బాబోయ్! నా తప్పేమీ లేదు, నేను అమాయకురాలిని, నేనేమీ చేయలేదు, నన్ను వదిలేయండి!” అని పిచుక ప్రాధేయ పడింది. కాని పంట నాశనం అయిన రైతులు కోపం మీద ఉన్నారు. పిచుక మాట నమ్మలేదు కదా, దాని వైపు అసహ్యంగా చూసి మరో రెండు దెబ్బలు వేసారు. ఇతరులు మన మిత్రులను చూసి మన గుణం ఏమిటో నిర్ధారించుకుంటారు. అందుకే మనం మంచి గా వున్న, మన స్నేహితులు చేడువారైతే మనం కూడా చెడ్డ వాళమనే అనుకుంటారు.

## పక్షుల ఐక్యత

ఒక అడవిలో ఒక పక్షుల గుంపు వుండేది. గంతులు వేస్తూ, కిచ చప్పుడు చేస్తూ అవి ఎప్పుడు కలిసి ఎగురుతూ ఉండేవి.

ఒక రోజు అలాగే కలిసి ఎగురుతుంటే, నేల మీద బోలెడన్ని ధాన్యపు గింజలు కనిపించాయి.

పక్షులంతా ధాన్యం తిందామని నేల దిగంగానే ఇద్దరు మనుషులు ఆ పక్షులను వల వేసి పట్టేశారు.

పక్షులన్నీ ఎవరికి వారు ఆందోళనగా తగిన బలంతో రెక్కలు కొట్టుకోవడం మొదలెట్టాయి. కానీ వలలోంచి బయట పడలేక పోయాయి.

పక్షుల రాజు, “ఇలా కాదు! ఎవరికి వారు రెక్కలు కొట్టుకుంటే లాభం లేదు. అందరం కలిసి, వలను మన పక్షి ముక్కులతో పట్టుకుని, ఒకటే సారి రెక్కలు ఆడిద్దాము. అప్పుడు మనం వలతో సహా ఎగిరిపోవచ్చు.” అని ఆదేశించాడు.

పక్షులంతా ఐకమత్యం తో రాజు చెప్పినట్టు చేసారు. అనుకున్నట్టే వలతో పాటు ఎగిరిపోయారు.

మనుషులు కింద ఆశ్చర్యంతో చూస్తూ ఉండి పోయారు. కాస్సేపటికి తరవడం మొదలెట్టారు కానీ అప్పటికీ పక్షులు చాలా పైకి ఎగిరిపోయాయి.

పక్షులకు మిత్రులైన ఎలుకల దగ్గిరికి ఎగురుకుంటూ వెళ్లి, ఎలుకలను సహాయం కోరాయి. ఎలుకలు చక వలను పళ్ళతో కొరికి ముక్కలు చేసేసాయి.

ఇలా పక్షులు అన్నీ ప్రాణాపాయ స్థితి లోంచి బయట పడి పది కాలాల పాటు సంతోషంగా వున్నాయి.

# 2019 సంక్రాంతి సందర్భంగా తెలుగు పోటీలు

## Junior Category – Telugu Speaking

- **Pick, Practice and speak on any 1 topic from below.**
- **Judging will be based on following.**
    - **UchchAraNa (Pronunciation) (5 pts)**
    - **Pada Vibhajana (Division of the text) (5 pts)**
    - **Bhavam (Sense of understanding of what you are speaking) (5 pts)**
    - **Fluency in articulation (5 pts)**

**Prepare and Present a short speech on any of the following topics in తెలుగు:**

1) మీకు ఇష్టమైన పాఠాంశ్యము (Subject) ఏమిటి? ఎందుకు?

2) మీరు భారత దేశం వెళ్ళినప్పుడు మీకు నచ్చిన ప్రదేశం ఏది? ఎందుకు?

Telugu Fine Arts Society
తెలుగు కళా సమితి
A 501 (c) Non Profit org, Tax ID : 22-2534166

# 2019 సంక్రాంతి సందర్భంగా తెలుగు పోటీలు

## Sub-Junior Category – Telugu Poem Recitation

- **Practice and memorize any 1 poem from below**
- **Bonus points for reciting 1 additional poem.**
- **Judging will be based on following.**
  - **UchchAraNa (Pronunciation) (5 pts + 2 bonus pts)**
  - **Pada Vibhajana (Division of the text) (5 pts + 2 bonus pts)**
  - **Bhavam (Sense of understanding of the poem) (5 pts + 2 bonus pts)**
  - **Fluency in recitation (5 pts + 2 bonus pts)**

### Poem Recital

| **Poem 1** | **Poem 2** |
|---|---|
| అల్పుడెపుడు పల్కు నాడంబరముగాను<br>సజ్జనుండుఁబల్కుఁజల్లగాను<br>కంచుమ్రోగునట్లు కనకంబు మ్రోగునా<br>విశ్వదాభిరామ వినురవేమ.! | ఉపకారికి ఉపకారము<br>విపరీతము కాదు సేయ వివరింపంగా<br>అపకారికి ఉపకారము<br>నెపమెన్నక సేయువాడు నేర్పరి సుమతీ! |
| **Poem 3** | **Poem 4** |
| తన కోపమె తన శత్రువు<br>తన శాంతమె తనకు రక్ష దయ చుట్టంబౌ<br>తన సంతోషమె స్వర్గము<br>తన దుఃఖమె  నరకమండ్రు తథ్యము సుమతీ! | శ్రీరాముని దయచేతను<br>నారూఢిగ సకలజనులు నౌరాఁయనగా<br>ధారాళమైన నీతులు<br>నోరూరఁగఁ జవులుపుట్ట నుడివెద సుమతీ! |
| **Poem 5** | |
| పలికెడిది భాగవత మఁట,<br>పలికించెడివాడు రామభద్రుం డఁట, నేఁ<br>బలికిన భవహర మగునఁట,<br>పలికెద, వేఱొండు గాథ బలుకఁగ నేలా? | |

# 2019 సంక్రాంతి సందర్భంగా తెలుగు పోటీలు

## Sub-Junior Category – Telugu Prose Reading

- **Pick, Practice and Read any 1 prose from below**
- **Judging will be based on following.**
  - **UchchAraNa (Pronunciation) (5 pts)**
  - **Pada Vibhajana (Division of the text) (5 pts)**
  - **Bhavam (Sense of understanding of what you are reading) (5 pts)**
  - **Fluency in reading (5 pts)**

### గుడికి వెళ్లేందుకు నియమములు

గుడికి వెళ్ళేందుకు, స్నానము చేసి, శుభ్రమైన బట్టలు ధరించి వెళ్ళాలి..గుడికి వెళ్ళినప్పుడు మొదటిగా, చెప్పులు విడిచి, చేతులు కడుక్కుని...గుడిలోకి ప్రవేశించాలి. దేవుళ్ళ చుట్టూ ప్రదక్షిణలు చేయాలి.. మన గోత్ర నామములుతో అర్చకులు పూజ చేసిన తర్వాత.. దేవుని ప్రార్ధించిన తర్వాత, పూజారి గారు శఠగోపం పెట్టి ఆశీర్వదిస్తారు. హారతి ఇచ్చి, తీర్ధ ప్రసాదాలు ఇస్తారు. కొద్ది సేపు దేవుని సన్నిధిలో కూర్చుని ప్రసాదము తినాలి. ఇవన్నీ, నిర్మలమైన మనసుతో చేయాలి.. అప్పుడే గుడికి వెళ్ళిన ఫలము సిద్ధిస్తుంది.

## ఒక కోతీ, రెండు పిల్లులు

అనగనగా రెండు పిల్లులు ఒక రొట్టె ముక్క కోసం దెబ్బలాడుకుంటున్నాయి. నాదంటే నాదని హోరా హోరీ గా గొడవపడుతున్న ఆ పిల్లులను ఒక కోతి చూసింది.

ఎంత సేపటికి వాటి గొడవ తీరట్లేదు, ఈ సమస్యకు పరిష్కారం వాటికి తోచలేదు.

మొత్తానికి కోతి వాటిని విడతీసి, “ఇంతోటి దానికి ఎందుకు దేబ్బలాడుతున్నారు? మీ సమస్యకి ఒకటే పరిష్కారం. ఈ రొట్టె ముక్కని మీరు చెరి సగం పంచుకోండి. కావాలంటే మీ ఇద్దరికీ సమానంగా నేను పంచి పెడతాను” అని చెప్పింది.

కోతి మాట ఆ పిల్లులకు నచ్చింది. ఆ రొట్టె ముక్క ను కోతికి అంద చేసారు.

కోతి ఆ ముక్కను రెండు గా చేసింది. “అయ్యో! ఒక ముక్క పెద్దగా వుందే!” అని కోతి ఆ ముక్క ను కొంచం కొరికి తినేసింది.

“అరెరే! ఇప్పుడు ఈ ముక్క పెద్దగా అయిపోయింది!” అని రెండో ముక్కలో కొంచం తినేసింది.

“ఛ! ఇప్పుడు ఇది పెద్దగా అయిపోయింది!” అని మళ్ళీ మొదటి ముక్కలో కొంచం తినేసింది.

ఇలా కొంచం కొంచం చేసి మొత్తం రొట్టె ముక్క కోతి తిని, తుర్రున చెట్టెక్కి పడుక్కుంది.

పిల్లులు రెండూ నోరు వెలేసి చూస్తూ వుండి పోయాయి. నిరాశగా వాటి దారిన అవి వెళ్లి పోయాయి.  అందుకే, పెద్దలు మనకి ఎప్పుడు చెపుతూ వుంటారు – ఇద్దరి మధ్య గోడవయినప్పుడు లాభం ఎప్పుడు మూడో వారికి చండుతుందని.

Telugu Fine Arts Society

తెలుగు కళా సమితి

A 501 (c) Non Profit org, Tax ID : 22-2534166

# 2019 సంక్రాంతి సందర్భంగా తెలుగు పోటీలు

## Sub-Junior Category – Telugu Speaking

- **Pick, Practice and speak on any 1 topic from below.**
- **Judging will be based on following.**
  - **UchchAraNa (Pronunciation) (5 pts)**
  - **Pada Vibhajana (Division of the text) (5 pts)**
  - **Bhavam (Sense of understanding of what you are speaking) (5 pts)**
  - **Fluency in articulation (5 pts)**

**Prepare and Present a short speech on any of the following topics in తెలుగు:**

1. తాతయ్య మరియు  అమ్మమ్మతో మీరు ఆడే ఆటలు?

2. అమ్మ వండే వంటలలో మీకు ఇష్టమైన వంట ఏది?